
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 5 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 5

# నిండుకుండలా కిన్నెరసాని రిజర్వాయర్

- స్వల్పంగా పెరుగుతున్న కిన్నెరసాని నీటిమట్టం



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 4,(ప్రజా జ్యోతి)** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని రిజర్వాయర్లోకి భారీగా వర్షం నీరు చేరుతుంది, దీంతో పిన్నెరసాన్ని రిజర్వాయర్ నిండుకుండల కనిపిస్తుంది, వర్షం కారణంగా 47 అడుగుల సామర్థ్యం గల కిన్నెరసాని రిజర్వాయర్ నీటిమట్టం మంగళవారం సాయంత్రానికి 400,09 అడుగులకు చేరింది, పిన్నెరసాని ఎగువ ప్రాంతాల వర్షాలు భారీగా కురుస్తుండడంతో రిజర్వాయర్లోకి ఇంట్లో 2000 క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు డ్యామ్ సైట్ అధికారులు తెలిపారు, కిన్నెరసాని రిజర్వాయర్ లోకి కొత్తనీరు చేరుతుండడంతో రిజర్వాయర్ కళకళలాడుతుండగా కిన్నెరసానికి పర్యాటకుల తాకిడి పెరిగింది, కిన్నెరసాని రిజర్వాయర్ ను వీక్షించేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




- ఈవీఎం గోడౌన్ భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 4,(ప్రజాజ్యోతి)** కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా గోడౌన్లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత కీలకమైన అంశమని, అందుకు అనుగుణంగా అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్, భద్రతా పర్యవేక్షణ ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకుండా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహించే భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి

మిగతా 2 లో...

- కొత్తగూడెం కార్పొరేషన్‌లో అభివృద్ధి పేరుతో కమిషన్ల కక్కుర్తి!
- ఏకైక బిడ్డర్‌కు రూ.600 కోట్ల డీపీఆర్ కట్టబెట్టడం వెనుక పెను అక్రమాలు!
- 1.6 శాతం డీపీఆర్ ఫీజు వెనుక 'వాటాల' పంపకాల ప్లాన్!
- ఏజెన్సీకి దక్కేది 0.5 శాతం మాత్రమే.. మిగిలిన అంకెలన్నీ లంచాల కేటాయింపులే..?
- ప్రజాప్రతినిధులకు 1 శాతం, కార్పొరేషన్ అధికారులకు 0.1 శాతం అంటూ ప్రచారం!
- తీరని పాత అప్పులుండగా.. ఈ రూ.600 కోట్ల భారమెందుకు?
- రోడ్లు, ఈ-బస్సులు, పార్కుల పేరుతో నిధుల మళ్లింపు మాయాజాలం!




# కమిషన్ల కోసమే.. పక్కా ప్రణాళిక..?

**(భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్ట్ 04, ప్రజాజ్యోతి):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంగా అభివృద్ధి పేరిట భారీ స్థాయిలో ప్రజాధన లూటీకి పక్కా స్కెచ్ అమలవుతున్నట్లు సంచలనాత్మక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలో రూ.600 కోట్ల భారీ రుణం తెచ్చేందుకు సిద్ధం చేస్తున్న డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) కన్సల్టెన్సీ టెండర్ వ్యవహారం వెనుక కోట్ల రూపాయల అక్రమాలు ముడిపడి ఉన్నాయని పుకార్లు వినబడుతున్నాయి. ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు తమ జేబులు నింపుకోవడమే ఏకైక ధ్యేయంగా పెట్టుకుని, ముందస్తు కసరత్తులు చేస్తూ పక్కా ప్రణాళిక రూపొందించుకున్నారని సమాచారం. అందుకే ఇతర పోటీ సంస్థలకు అవకాశం ఇవ్వకుండా, టెండర్ ప్రకటన విడుదల కాకముందే ఏ ప్రజాప్రతినిధికి ఎంత పర్సంటేజీ దక్కాలి, ఏ అధికారికి ఎంత మొత్తం ముడుపులు ముట్టాలనేది ఏసీ గదుల్లో ముందే మాట్లాడుకుని, కేవలం ఒకే ఒక్క సంస్థ బరిలోకి వచ్చేలా 48 గంటల స్వల్ప వ్యవధితో డ్రామా టెండర్

మిగతా 2 లో...

# ఏళ్ల తరబడి మొరపెట్టుకున్నా మారని పరిస్థితి..

- పుణ్యపు వాగుపై శాశ్వత వంతెన కోసం ఎదురుచూపులు
- ప్రతి వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం తప్ప పరిష్కారం శూన్యం



**ఆళ్ళపల్లి,ఆగస్టు4. (ప్రజాజ్యోతి)** ఆళ్ళపల్లి మండలనికి జిల్లా కేంద్ర మధ్యలో రాకపోకల అంతరాయం పుణ్యపు వాగుపై శాశ్వత వంతెన నిర్మించాలని స్థానిక ప్రజలు ఏళ్ల తరబడి విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగు మరోసారి ఉప్పొంగి ప్రవహించడంతో లో-లెవల్ వంతెన నీటమునిగి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని స్థానికులు చెబుతున్నారు. వాగు ఉప్పొంగిన ప్రతిసారి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడం, అత్యవసర సేవలు సైతం ఆలస్యం కావడం, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడటం సాధారణమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత వంతెన నిర్మించాలని

మిగతా 2 లో...

# ఫోన్‌లోనే ప్రజల సమస్యలకు స్పందన

- 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే శ్రీకారం




**దమ్మపేట, ఆగస్టు 4(ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో వేటు న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను స్వీకరించిన ఎమ్మెల్యే, ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, రెవెన్యూ, సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత శాఖల అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

మిగతా 2 లో...

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




(మొదటి పేజీ తరువాయి...)
అనుమతించరాదని ఆదేశించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఏవైనా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్‌లోనే ప్రజల సమస్యలకు స్పందన

(మొదటి పేజీ తరువాయి...)
చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని అన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు. ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానం కొనసాగిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## ఏళ్ల తరబడి మొరపెట్టుకున్నా మారని పరిస్థితి

(మొదటి పేజీ తరువాయి...)
ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి చేసినప్పటికీ హామీలు తప్ప కార్యరూపం దాల్చలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతి ఏడాది వరదల సమయంలో సమస్య బయటపడుతున్నా, వర్షాలు తగ్గిన తర్వాత దానిని పట్టించుకునే వారు కనిపించడం లేదని అంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పుణ్యపు వాగుపై శాశ్వత వంతెన నిర్మించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. లేకపోతే ప్రతి వర్షాకాలంలో ఇదే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కమిషన్ల కోసమే.. పక్కా ప్రణాళిక..?

(మొదటి పేజీ తరువాయి...)
ముగించేశారనే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### ♦ వాటాల ఆరోపణలు ఇవి ..

టెండర్ దక్కించుకున్న సదరు కన్సల్టెన్సీ ఏజెన్సీకి ఆమోదిత ప్రాజెక్ట్ విలువలో 1.6 శాతం ఫీజుగా చెల్లించేలా అధికారికంగా ఒప్పందం చేసుకున్నారు. దీని ప్రకారం రూ.600 కోట్ల ప్రాజెక్టు తుది ఆమోదం పొందితే కన్సల్టెన్సీకి దాదాపు రూ.9.60 కోట్లు ఫీజు రూపంలో వెళ్తాయి. అయితే బయటకు ఇది చట్టబద్ధమైన టెండర్ అని చెప్తున్నప్పటికీ, లోపల జరిగిన ముసుగు ఒప్పందాల ప్రకారం తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఇందులో డీపీఆర్ రూపొందించే ఏజెన్సీకి దక్కేది 0.5 శాతం అంటే కేవలం రూ.3 కోట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన నిధుల్లో ఇక్కడి ముఖ్య ప్రజాప్రతినిధుల గ్రూప్‌కు 1 శాతం ప్రకారం రూ.6 కోట్ల వరకు వాటాల రూపంలో చేరేలా ముందస్తు ముహూర్తం ఖరారైందని సమాచారం. అలాగే ఈ అక్రమ ప్రక్రియకు వేగంగా చక్రం తిప్పినందుకుగాను కార్పొరేషన్‌లోని కొందరు కీలక అధికారులకు 0.1 శాతం చొప్పున రూ.60 లక్షల వరకు ముడుపులు చెల్లించేలా పాల్వంచ కేంద్రంగా ఒప్పందం కుదిరినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

### ♦ ఇప్పటికే ఉన్న అప్పులు ఇవి..

మరోవైపు ఇప్పటికే కొత్తగూడెం కార్పొరేషన్ తీవ్ర ఆర్థిక లోటులో, పాత అప్పుల భారం కింద నలిగిపోతోంది. కార్పొరేషన్ పాత రుణాల చరిత్ర పరిశీలిస్తే.. 1999లో హడ్కో నుంచి తీసుకున్న ₹12.65 కోట్ల రుణం, 2000లో ఎల్ఐసీ నుంచి తెచ్చిన ₹2.26 కోట్ల రుణం, అలాగే 2016లో ప్రపంచ బ్యాంకు నిధుల పేరిట పొందిన ₹44 కోట్ల రుణం ఇంకా చెల్లించాల్సి ఉంది. ఈ పాత రుణాలకు చెల్లించాల్సిన అసలు, చక్రవడ్డీల భారమే ఏటా కార్పొరేషన్ ఖజానాపై ఇప్పటికే తీవ్ర ప్రభావం చూపుతోంది. దీనికి తోడు పన్నుల రూపంలో రావాల్సిన నిధులు సమయానికి రాక.. చివరకు సిబ్బంది జీతాలు, అత్యవసర పారిశుధ్య పనులకే కొరత ఏర్పడుతోంది. ఇందులోనూ కొందరు ప్రజాప్రతినిధుల స్వార్థ ప్రయోజనాల వల్ల చెల్లించాల్సిన ట్యాక్ లకు ఎగనామం పెడుతున్నారు. ఈ సమస్యలతో కార్పొరేషన్ ఇప్పటికే ఆర్థికంగా సతమతమవుతుంటే, మళ్లీ ఏకంగా రూ.600 కోట్ల కొత్త అప్పు మోపడం అంటే భవిష్యత్తులో స్థానిక ప్రజలపై పన్నుల భారం మోపడమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ♦ అప్పు చేసి చేద్దామంటున్నాయి ఇవి ..

ఇక అప్పు చేసి చేయాల్సిన 'అభివృద్ధి' ఏంటో, దాని వెనుక ఉన్న వాస్తవాలేంటో పరిశీలిస్తే అధికారుల అసలు ఆంతర్యం బయటపడుతోంది. మొదటగా 45 కిలోమీటర్ల హైవే రోడ్ల సుందరీకరణ విషయానికొస్తే.. ఇప్పటికే జాతీయ, రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా ఆర్ అండ్ బి, ఎన్హెచ్ఏఐ నిధులు కేటాయిస్తాయి. వాటిని వదిలేసి కార్పొరేషన్ అప్పులతో రోడ్ల అందంగా తీర్చిదిద్దుతామనడం హాస్యాస్పదంగా ఉంది. ఇక రెండవది కొత్త బస్టాండ్ నిర్మాణం, ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు అనేది ప్రజా రవాణా సంస్థ అయిన టీజీఎస్ఆర్టీసీ లేదా కేంద్ర ప్రభుత్వ 'పీఎమ్ ఈ-బస్ సేవా' పథకం కింద జరగాలి తప్ప, మున్సిపల్ కార్పొరేషన్ వందల కోట్ల అప్పు తెచ్చి బస్టాండ్ నిర్మించడం, బస్సులు కొనడం ఎక్కడైనా ఉందా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పార్కులు, బస్టాండ్ల సుందరీకరణకు మున్సిపాలిటీ సాధారణ నిధులు లేదా 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులు సరిపోతాయి. వీటితో పాటు డ్రైనేజీలు, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, ఎల్ఈడీ వీధి దీపాలు, ఫుట్‌పాత్‌లు, వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, తదితర అభివృద్ధి పనులను ప్రతిపాదనాలో ఉన్నాయి.

## విచారణ ఆదేశాలకు డిమాండ్..

వాస్తవానికి కొత్తగూడెం పట్టణంలో సింగరేణి, కేటీపీఎస్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ఉండటంతో సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్లే అవకాశాలు ఉన్నాయి. అలాంటి నిధులను సమీకరించే ప్రయత్నాలు చేయకుండా భారీ రుణాన్ని ప్రతిపాదించడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పైగా సింగరేణి డీఎంఎఫ్ నిధుల నుండి సుమారు రూ.150 కోట్ల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఓ మంత్రి ఇలాకాకు బదిలీ అయ్యాయని సమాచారం. అలాంటి నిధులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టకుండా అనవసరంగా కార్పొరేషన్‌పై రుణభారం మోపితే చివరికి ఇక్కడి ప్రజలే తీవ్రంగా ఇబ్బంది పడతారు. ఇవ్వన్ని కూడా ప్రభుత్వ నిధులతో లేదా ప్రత్యేక గ్రాంట్లతో చేపట్టాల్సిన పనులు. వీటి కోసం భారీగా అప్పులు తెచ్చి, దానిపై 1.6% డీపీఆర్ ఫీజులు చెల్లించడం చూస్తుంటే.. వాటి పేరిట కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నొక్కేయడమే ఏకైక లక్ష్యంగా కనిపిస్తోంది. అభివృద్ధి పేరుతో కొత్తగూడెం కార్పొరేషన్‌ను అప్పుల పాలు చేస్తూ, దొడ్డిదారిన కోట్ల రూపాయల కమిషన్లు పంచుకోవడానికి వేసిన ఈ డీపీఆర్ స్కెచ్‌పై వెంటనే సమగ్ర విచారణ జరగాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 48 గంటల్లో పూర్తి చేసిన ఈ అక్రమ టెండర్‌ను తక్షణమే రద్దు చేయాలని, కౌన్సిల్ సభ్యులకు, ప్రజలకు పూర్తి సంమచారం లేకుండా సాగుతున్న ఈ దందాపై జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులు స్పందించి విచారణకు ఆదేశించాలని కోరుతున్నారు. లేకపోతే ఈ స్వార్థపూరిత లంచాల వ్యవహారం కొత్తగూడెం మున్సిపాలిటీని శాశ్వతంగా దివాలా తీయించడం ఖాయంగా కనిపిస్తోంది.

# 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ప్రజా చైతన్య యాత్రలు

- ♦ ఆగస్టు 6 నుంచి 14 వరకు జిల్లావ్యాప్తంగా సీపీఐ యాత్రలు
- ♦ ప్రతి ఎకరానికి సీతా రామ జలాలు అందించాలని డిమాండ్
- ♦ పెండింగ్‌లో ఉన్న 73 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి
- ♦ ధరల పెరుగుదల, కార్మిక చట్టాలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం
- ♦ కేటీపీఎస్ వద్ద కొత్త ప్లాంట్, భద్రాచలం ఐదు గ్రామాల విలీనానికి డిమాండ్
- ♦ సెప్టెంబర్ 1న ఢిల్లీలో భారీ బహిరంగ సభకు పిలుపు
- ♦ మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే షాబిర్ పాషా




**కొత్తగూడెం, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 14 వరకు జిల్లావ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా తెలిపారు. కొత్తగూడెం పట్టణంలోని తాటిపల్లి రెసిడెన్సీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 7.80 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం కేవలం 2.40 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందన్నారు. వంద కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు తవ్వి జిల్లా ప్రజలను నిర్వాసితులను చేసినప్పటికీ ఇక్కడి రైతాంగానికి పూర్తి స్థాయిలో సాగునీరు అందకపోవడం బాధాకరమన్నారు. ఆయకట్టు పరిధిని విస్తరించి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లోని చెరువులను నింపి ప్రతి ఎకరానికి సీతారామ జలాలు అందించాలని కోరారు. నిత్యావసర వస్తువులు, పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని, రైతులకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని కోరారు. మతోన్మాద శక్తుల నుంచి దేశ ఐక్యతను, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 73 వేల ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలని, విద్య, వైద్య సేవలను పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 14 వరకు 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలు, గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడతామన్నారు. అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో "దేశంలో మార్పు కోసం" లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ యాత్రలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, వి. పూర్ణచందర్‌రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ల వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్.కె. ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో జలమయంగా మారిన పాల్వంచ పట్టణం

- చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు
- ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు
- అంబేద్కర్ సెంటర్, ఒడ్డుగూడెం, కాంట్రాక్టర్స్ కాలనీ, జయమ్మ కాలనీ లను చుట్టుముట్టిన వర్షపునీరు
- దమ్మపేట సెంటర్లో రోడ్డుపైకి చేరుతున్న వర్షపు నీరు నిలిచిపోతున్న రాకపోకలు
- ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇవే సమస్యలు ఉన్నప్పటికీ పట్టించుకోని అధికారులు
- జలమయంగా మారటానికి కారణం భూ కబ్జాదారుల?
- అక్రమ నిర్మాణాలే కారణం అంటున్న ప్రజలు







**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 4, (ప్రజా జ్యోతి)** సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పాల్వంచ పట్టణం జలమయంగా మారింది, రాత్రి వేళలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి పట్టణంలోని ఒడ్డుగూడెం, కాంట్రాక్టర్స్ కాలనీ, జయమ్మ కాలనీ, అయ్యప్ప నగర్, శ్రీనివాస కాలనీ, తెలంగాణ నగర్ ప్రాంతాలు పూర్తిగా వర్షపు నీరు చుట్టుముట్టి జలమయంగా మారాయి, కొన్ని గృహాలు వర్షపు నీటిలో మునిగి ఉండటంతో ఇళ్లలోని ప్రజలు బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు, వర్షం కారణంగా దమ్మపేట సెంటర్ నుండి ములకలపల్లి వెళ్లే ప్రధాన రహదారి చెరువును తలపించే విధంగా మారడంతో ఇరువైపులా రాకపోకలు పూర్తిగా స్తంభించాయి, అదేవిధంగా పట్టణంలోని పలు డివిజన్లో వర్షపు నీరు కారణంగా డ్రైనేజీలు పొంగిపొర్లి రహదారుల పైకి రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు, కొన్ని ప్రాంతాలలో విష సర్పాలు ,తేళ్లు కనిపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు, అదేవిధంగా భారీ వర్షంతో పాల్వంచ పట్టణ , మండల పరిధిలోని కొన్ని చోట్ల రహదారులు బురదమయంగా మారాయి, ప్రతి సంవత్సరం ప్రధానంగా ఒడ్డు గూడెం జయమ్మ కాలనీ దమ్మపేట సెంటర్లో ఇవే సమస్యలు ఎదురవుతున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, వర్షాకాలంలో సమస్య తలెత్తినప్పుడు మాత్రం సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను చూసి పరిష్కరిస్తామని చెప్పడమే కానీ ,అవి అమలకు నోచుకోకపోవడంతో ప్రతి సంవత్సరం ప్రజలు, వాహనదారులు ఈ ఇబ్బందులు ఇంకెన్నాళ్లు ఎదుర్కోవాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు, కార్పొరేషన్ అయినప్పటికీ ఎన్ని నిధులు వచ్చినా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రజల నోట మాట వినిపిస్తుంది, ప్రతి ఏటా వర్షాకాలంలో పైన తెలిపిన వీధులన్నీ జలమయంగా మారటానికి గల కారణం భూ కబ్జాదారుల వలన? లేక అక్రమ నిర్మాణా లా? ప్రభుత్వ భూములను ఆక్రమించి వెంచర్లు వేయడం కారణమా? డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడమా? ఈ కారణాలలో ఏ కారణమైన కావచ్చు కానీ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజల మాత్రం అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదనిపిస్తుంది, ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు పైన తెలిపిన ప్రాంతాలలో పర్యటించి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు, ప్రధానంగా దమ్మపేట సెంటర్ డౌన్లో నీరు నిలవకుండా వాహనదారులు ఇబ్బందులను గుర్తించి తక్షణమే పెద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, జలదిగ్బంధంలో ఉన్న ప్రాంతాలను గుర్తించి అందుకు గల కారణాలను తెలుసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా తనగాల తిరుపతిరావు

- జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు



**దమ్మపేట, ఆగస్టు 4(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ దమ్మపేట మండల అధ్యక్షుడిగా నియమితులైన తనగాల తిరుపతిరావు నియామక ఉత్తర్వులను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ నియామకం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆశీస్సులతో పాటు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆశీర్వాదంతో జరిగినట్లు తెలిపారు.తనగాల తిరుపతిరావు మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం కోసం, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

# ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు

**చర్ల, ఆగస్టు 04:(ప్రజాజ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.మంగళవారం చర్లలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ పేదలపై భారాలు మోపుతోందని, వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరల పెంపు, కార్మిక హక్కుల హరణ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణ, ఆదివాసులపై ఆంక్షలు, రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగించే చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6 నుంచి 12 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రలను, సెప్టెంబర్ 1న జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆగస్టు 7న చర్లలో నిర్వహించే ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.జిల్లా రైతాంగానికి సాగునీరు అందించేందుకు పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని, దుమ్ముగూడెం–ప్రగళ్లపల్లి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలపాలని, భద్రాచలం గోదావరి కరకట్టను పొడిగించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని, చర్ల మండలం వడ్డిపేట వద్ద చెక్‌డ్యామ్ నిర్మించి 22 గిరిజన గ్రామాలకు సాగునీరు అందించాలని, తాళిపేరు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి చలమల, తిప్పాపురం, బత్తినపల్లి తదితర గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని కోరారు.ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు కోడిరెక్కల కల్లూరి సీతారాములు, ఆండ్రు వామనరావు, కట్టం ముత్తయ్య, కట్టం నాగేశ్వరరావు, ఉప్పులూరి నాగరాజు, తోట శ్రీను, కల్లూరి సమ్మయ్య, సోడి వెంకటేశ్వర్లు, పరిష్క వెంకటేశ్వర్లు, బొగ్గుల జోగయ్య, చెన్నం సాంబశివరావు, నరసింహారావు, భద్రం కన్నయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

- బీఆర్ఎస్ పినపాక మండల నాయకులు



**పినపాక,ఆగష్టు 04(ప్రజాజ్యోతి)**మహిళను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం అత్యంత సిగ్గుచేటైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల నాయకులు తీవ్రంగా విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుపై నమోదైన కేసు పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాల్లో భాగమేనని వారు ఆరోపించారు.మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాజకీయంగా రేగా కాంతారావును ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ తప్పుడు కేసులను ఆశ్రయిస్తోందని విమర్శించారు. ప్రజల్లో బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని, అందుకే ఇలాంటి ఆరోపణలు, కేసులతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.రేగా కాంతారావుపై నమోదైన కేసు ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందని గుర్తుచేసిన నాయకులు, ఆ కేసులో నిజానిజాలు తేల్చాల్సింది కోర్టేనని, కాంగ్రెస్ పార్టీ కాదని స్పష్టం చేశారు. విచారణ పూర్తికాకముందే కాంగ్రెస్ నాయకులు తీర్పులు చెప్పడం చట్టాన్ని, న్యాయవ్యవస్థను అవమానించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని ఆరోపించారు. మహిళల సంక్షేమం పేరుతో ప్రచారం చేసిన పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పుడు మహిళలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం దురదృష్టకరమని అన్నారు. సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సీనియర్ నాయకులు వాసు బాబు మాట్లాడుతూరేగా కాంతారావుపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని, చట్టపరమైన ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎవరూ అనవసర వ్యాఖ్యలు చేయరాదని సూచించారు. కాంగ్రెస్ నాయకులు పదేపదే అసత్య ఆరోపణలు చేస్తూ, వ్యక్తిగత విమర్శలకు దిగితే బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం ఇస్తుందని హెచ్చరించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు బుల్లిబాబు, మైనార్టీ సెల్ నాయకులు జహంగీర్, మాజీ ఎంపీటీసీ శేఖర్ లు మాట్లాడుతూరాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు ఉండాలని, వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు ప్రజాస్వామ్యానికి మంచివి కావన్నారు . ప్రజలు నిజాలను గమనిస్తున్నారని, రాజకీయ కక్షసాధింపును ఎప్పటికీ సమర్థించరని అన్నారు.రేగా కాంతారావుకు సంఘీభావం తెలిపారు. కేసు విషయంలో కోర్టు ఇచ్చే తీర్పును అందరూ గౌరవించాలని, అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనవసర వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని వారు కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పినపాక మండలానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీబీ బాధితురాలికి అండగా డాక్టర్ శ్రీధర్

- మానవత్వం చాటిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

**చర్ల, ఆగస్టు 04:(ప్రజాజ్యోతి ):** మానవత్వాన్ని చాటుతూ డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శ్రీధర్ నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం చర్ల–కొయ్యూరు పరిధికి చెందిన ఓ క్షయవ్యాధి (టీబీ) బాధితురాలిని దత్తత తీసుకున్నారు. ఆమె చికిత్స పొందుతున్న ఆరు నెలల కాలం పాటు అవసరమైన పోషకాహారాన్ని స్వయంగా అందజేస్తానని ప్రకటించారు.ఈ సందర్భంగా డా. శ్రీధర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఉద్యోగి ఒక టీబీ రోగిని దత్తత తీసుకోవాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రోజువారీ జీవితంలో అనేక ఖర్చులు చేస్తున్నప్పటికీ ఒక టీబీ రోగికి పోషకాహారం అందించేందుకు అయ్యే వ్యయం చాలా స్వల్పమని అయితే దాని ద్వారా కలిగే సంతృప్తి అమూల్యమని అన్నారు.టీబీ బాధితుల్లో చాలామంది పేదరికం కారణంగా సరైన పోషకాహారం తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని మందులతో పాటు పౌష్టికాహారం కూడా చికిత్సలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి టీబీ బాధితులను దత్తత తీసుకుని పోషకాహారం అందిస్తే దేశం నుంచి క్షయవ్యాధిని త్వరితగతిన నిర్మూలించవచ్చని పిలుపునిచ్చారు.డా. శ్రీధర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) బూర్గంపహాడ్ మండల నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక



**బూర్గంపహాడ్,ఆగస్టు4 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజే–ఐజేయు) బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు.

**ప్రింట్ మీడియా కమిటీ...**మండల అధ్యక్షుడిగా జక్కిరెడ్డి మల్లారెడ్డి (ఆంధ్ర ప్రభ), ప్రధాన కార్యదర్శిగా కోటా రమేష్ (ప్రజా ప్రతిభ), కోశాధికారిగా దానూరి శ్రీనివాస్ (నేటి దర్శిని) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పల్లంటి రమేష్ (తెలుగు ప్రభ), కేసుపాక రాజా (మన భద్రాద్రి), సహాయ కార్యదర్శులుగా చేతుల శ్రీనివాస్ (ప్రజాదర్బార్), గార్లపాటి శంకర్ (వేటూ న్యూస్) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మచ్చా సురేష్ (ప్రజా జ్యోతి), పల్లంటి హరీష్ (విజయక్రాంతి),ఎం.డి. ముజాఫర్ (విజన్ ఆంధ్ర) ఎంపికయ్యారు.

**ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ...**మండల అధ్యక్షుడిగా కుందూరు శ్రీనివాస్ రెడ్డి (6 టీవీ), కార్యదర్శిగా నుసుం సుబ్బారెడ్డి (మహా టీవీ), కోశాధికారిగా పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి (సాక్షి టీవీ), గౌరవ అధ్యక్షుడిగా ఎన్. రమేష్ (ప్రజా వాణి) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మూల వెంకట రమణారెడ్డి (రాజ్ న్యూస్), బి.రాజా(ఏబి న్యూస్), సహాయ కార్యదర్శులుగా మహేష్ రెడ్డి (ఐ న్యూస్), జి.సుధాకర్ (ఎస్ న్యూస్), సహాయ కోశాధికారిగా బత్తుల రఘు (వీబీ న్యూస్) ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా ఆదినారాయణ (డీఆర్‌బి న్యూస్), పేరాల శ్రీనివాస్, వి. సందీప్ (ఫ్లాష్ న్యూస్–9) ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీల సభ్యులను ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మైథిలి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుగోపాల్, జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి జూనుముల రమేష్‌తో పాటు పలువురు జర్నలిస్టులు అభినందించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి అభివృద్ధి కోసం నూతన కమిటీలు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చీమకుర్తి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నాగచంద్ర, జిల్లా కోశాధికారి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు శ్రీహరి, చంద్రశేఖర్, మారుతి శ్రీనివాసరావు, ప్రింట్ మీడియా పినపాక డివిజన్ అధ్యక్షుడు వెంకట్, కార్యదర్శి జోషి, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు పంపన రమేష్, కార్యవర్గ సభ్యులు శివ, నరసింహారెడ్డి, గుర్రం రవి తదితరులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## దళితుల పేరుతో రాజకీయం వద్దు..!

- **దళితుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి: కుంపటి నాగరాజు మాదిగ**



**కొత్తగూడెం, ఆగస్టు 4, (ప్రజాజ్యోతి):** దళితుల పేరుతో రాజకీయాలు చేయడం మానేసి, వారి సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో పని చేయాలని పాత కొత్తగూడెం 11వ డివిజన్ సీపీఐ కార్యదర్శి కుంపటి నాగరాజు మాదిగ అన్నారు. చర్మకారుల ఇళ్ల స్థలాలు, లిడ్‌క్యాప్ పథకాల పేరుతో ఎన్నో ఏళ్లుగా హామీలు ఇస్తున్నా అమలు కావడం లేదన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు దళితుల సమస్యలను పట్టించుకోని కొందరు నాయకులు ఇప్పుడు పార్టీలు మారి అదే అంశాలతో ప్రజల్లోకి వస్తున్నారని విమర్శించారు. రోడ్ల పక్కన చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న నిజమైన చర్మకారుల సమస్యలను ముందుగా పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి దళిత విద్యార్థికి అంబేద్కర్ అభ్యాసం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దళితుల విద్య, ఉపాధి, గృహ స్థలాలు, సంక్షేమ పథకాల అమలుపై రాజకీయాలకు అతీతంగా పోరాడాలని ఆయన కోరారు. అలాగే పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటివరకు మొదటి విడత బిల్లులు విడుదల కాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు విడుదల చేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# ప్రజల చెంతకే ప్రజా ప్రభుత్వం





**ఇల్లందు, ఆగస్ట్ 4 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వంలో ప్రజల చెంతకే వెళ్లి వారికి అండగా నిలవడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మండలంలో బాలాజీ నగర్ పంచాయితీలో అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్ కావడంతో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ఇంటింటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మండలంలోని మామిడిగూడెం, కోమరారం, పోలారం, పోచారం తండా, మాణిక్యారం, రేపల్లెవాడ, చల్ల సముద్రం, సుభాష్ నగర్, పూబెల్లి గ్రామపంచాయతీలలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నేరుగా సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యురాలు బానోత్ శారద, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు, బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు వాంకుడోత్ సతీష్, పోచారం తండా, మాణిక్యారం, పూబెల్లి, సుభాష్ నగర్ సర్పంచులు వాంకుడోత్ భారతి శ్రీను, పూనెం స్వర్ణలత సంతోష్, మెచ్చా సాయమ్మ, వల్లాల మంగమ్మ, పోలారం ఉప సర్పంచ్ ధారావత్ చంద్రశేఖర్, నాయకులు కాకటి భార్గవ్, ధనుంజయ్, కల్తి పద్మ, చెన్నూరి శ్రీను, చెన్నూరి కృష్ణ, ధరావత్ తారాచంద్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నక్సలైట్ల ఆయుధాల డంప్ స్వాధీనం

- **బోల్ట్ యాక్షన్ రైఫిల్, 49 లైవ్ కార్ట్రిడ్జ్‌లు,ఆయుధాలు స్వాధీనం**





**చర్ల , ఆగస్టు 04(ప్రజాజ్యోతి):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా భేజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోధరాజ్‌పదర్ అటవీ ప్రాంతంలో నక్సలైట్లు దాచిపెట్టిన ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు, సీఆర్పీఎఫ్ సంయుక్త బృందం స్వాధీనం చేసుకుంది. స్థానిక సమాచారం ఆధారంగా చేపట్టిన ప్రత్యేక కూంబింగ్ ఆపరేషన్‌లో ఈ విజయాన్ని సాధించారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మయాంక్ గుర్జర్ ఐపీఎస్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఆపరేషన్స్) రోహిత్ షా ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, కొంటా డీఐజీ (ఆపరేషన్స్) రాజేష్ పాండే, సీఆర్పీఎఫ్ 50వ బెటాలియన్ కమాండెంట్ ప్రేమ్‌జిత్ కుమార్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించారు.ఆగస్టు 3న సీఆర్పీఎఫ్ 50వ బెటాలియన్ 'ఈ' కంపెనీ అసిస్టెంట్ కమాండెంట్ నీరజ్ కుమార్ నేతృత్వంలోని సీఆర్పీఎఫ్, భేజ్జీ పోలీసుల సంయుక్త బృందం బోధరాజ్‌పదర్ అటవీ ప్రాంతంలో ప్రత్యేక కూంబింగ్ చేపట్టింది. ఏలార్మడుగు ఎఫ్‌వోబీ క్యాంపు నుంచి బయలుదేరిన బృందం సుమారు 2.8 కిలోమీటర్ల దూరంలోని అడవిలో నక్సలైట్లు దాచిపెట్టిన డంప్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుంది.

**స్వాధీనం చేసుకున్న సామగ్రి:** 315 బోర్ బోల్ట్ యాక్షన్ రైఫిల్ – 1 ,7.62×39 మి.మీ లైవ్ కార్ట్రిడ్జ్‌లు – 47, 7.62×51 మి.మీ లైవ్ కార్ట్రిడ్జ్‌లు – 2, అల్యూమినియం కంటైనర్ – 1 ,ఆపరేషన్ అనంతరం భద్రతా సిబ్బంది అంతా సురక్షితంగా ఏలార్మడుగు క్యాంపుకు తిరిగి చేరుకున్నారు.ఈ సందర్భంగా సుకుమా పోలీసులు, భద్రతా దళాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. నక్సల్స్‌కు సంబంధించిన ఏవైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చర్ల పీహెచ్‌సీలో ఆశా డే సమావేశం

- **రక్తహీనత , మలేరియా నివారణపై అప్రమత్తంగా ఉండాలి- డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్**





**చర్ల, ఆగస్టు 04(ప్రజా జ్యోతి):** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా డే సమావేశాన్ని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శ్రీధర్ పాల్గొని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు నెల థీమ్ యుక్తవయస్సులో వచ్చే రక్తహీనతపై అవగాహన కల్పిస్తూ దాని నివారణకు పోషకాహారం తీసుకోవడం, ఐరన్–ఫోలిక్ యాసిడ్ మాత్రలు క్రమం తప్పకుండా వినియోగించడం ఎంత ముఖ్యమో వివరించారు.ప్రతి శుక్రవారం "డ్రై డే" నిర్వహించి ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమల నివారణ చర్యలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని జ్వరం వచ్చిన వారిని గుర్తించి పర్యవేక్షించాలని తెలిపారు.జ్వరం వచ్చిన వారికీ మ లేరియా నిర్ధారణ కోసం వేగవంతమైన రక్త పరీక్ష (ఆర్‌డీటీ) తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లి తిరిగి వచ్చిన వారి వివరాలను సేకరించి వారిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మలేరియా వ్యాప్తిని అరికట్టేందుకు ఈ చర్యలు ఎంతో కీలకమని అన్నారు .వర్షాలు, వరదల నేపథ్యంలో వాగులు పొంగిపొర్లే, గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ప్రసవ తేదీ సమీపంలో ఉన్న గర్భిణుల జాబితాను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాంటి గర్భిణులను ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం లేదా ఏరియా ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఆశా కార్యకర్తలు గర్భిణులతో కలిసి ఆసుపత్రికి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. హారిక, డీపీఎంఓ పాయం శ్రీను, హెల్త్ సూపర్ వైసర్ పి. కృష్ణయ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- **ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి శిక్షణ – డా. కంచర్ల వెంకటేష్**



**టేకులపల్లి,ఆగస్టు04 ప్రజాజ్యోతి:** వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులనుసమర్థవంతంగాఎదుర్కొనేందుకు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (సులానగర్) వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ సూచించారు. మంగళ వారం ఆయన ఆధ్వర్యం లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, వైద్య సిబ్బందికి శిక్షణా–సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, విరేచనాలు వంటి వర్షాకాల వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు జాగ్రత్తలు, ప్రజలకు అందించాల్సిన ఆరోగ్య సూచనలపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామాల్లో జ్వర సర్వేలు నిర్వహించడం, ఇంటింటి సందర్శనలు చేపట్టడం, దోమల నివారణ చర్యలు అమలు చేయడం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, తాగునీటి భద్రత, వ్యక్తిగత పరిశుభ్రత, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణతో పాటు టీకాల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.అలాగే గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టడం, అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహించ డం,పైపుల లీకేజీలను వెంటనే మరమ్మతు చేయించడం, ప్రజారోగ్య పరిరక్షణలో పంచాయతీ సిబ్బందితో సమన్వయం పెంచుకుని పనిచేయాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి బాధితులను వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తరలించడంతో పాటు ప్రతి గ్రామంలో ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఆశా కార్యకర్త లు,వైద్య సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్య, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి పున్నమయ్య, సూపర్వైజర్లు గుజ్జా విజయ, కౌసల్య సింగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

- **డీఈఓకు పీడీఎస్‌యూ వినతి**
- **ప్రధానోపాధ్యాయుడుపై చర్యలుతీసుకోవాలని డిమాండ్**



**టేకులపల్లి,ఆగస్టు04, ప్రజాజ్యోతి:**టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన విద్యార్థుల పరస్పర ఘర్షణ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ప్రణయ్ కుమార్,జె.గణేష్ మాట్లాడుతూ, ఐదు రోజుల క్రితం పదో తరగతి విద్యార్థుల మధ్య తరగతి గదిలోనే ఘర్షణ చోటుచేసుకుని పరస్పరం దాడులు చేసుకున్నారని తెలిపారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయినప్పటికీ, పాఠశాల యాజమాన్యం తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.సంఘటనపై సమగ్ర విచారణ నిర్వహించకుండా విద్యార్థులకు టీసీలు ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారని ప్రధానోపాధ్యాయుడిపై విమర్శలు చేశారు. అలాగే ఘటన జరిగినప్పటి నుంచి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కూడా స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులు గ్రూపులుగా విడిపోయి ఘర్షణలకు దిగడం, కొందరు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల మధ్య అంతర్గత విభేదాలు కూడా పాఠశాల వాతావరణంపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు.మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపాలు, బాలురకు మరుగుదొడ్ల లేమి, బాలికలకు సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం,భోజన సమయంలో విద్యార్థులు ఎండలో నిలబడి భోజనం చేయాల్సిన పరిస్థితి, ఆర్వో తాగునీటి ప్లాంట్ సరిగా పనిచేయకపోవడం వంటి సమస్యలను కూడా వినతిపత్రంలో ప్రస్తావించినట్లు తెలిపారు.విద్యార్థుల భద్రత, విద్యా వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో జరిగిన ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపి, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడు, అలాగే ఘటన అనంతరం పాఠశాలను సందర్శించలేదని ఆరోపిస్తున్న ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరారు.పీడీఎస్‌యూ ప్రతినిధులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

## ఆదివాసీ ఐక్యతకు ప్రతీకగా ఆగస్టు 9న చలో కొత్తగూడెం

- **మహా సాంస్కృతిక ర్యాలీని విజయవంతం చేయాలని యువతకు పిలుపు**



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి ):**ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఆదివాసీ మహా సాంస్కృతిక ర్యాలీని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలోని భీముడుగూడెం, పెంట్లం గ్రామాల్లో జోడ కబురు కార్యక్రమం నిర్వహించి ర్యాలీపై విస్తృతంగా అవగాహన కల్పించారు.జాతీయ ఆదివాసీ 9 తెగల చైర్మన్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం యువత, విద్యావంతులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కుంజా వెంకటేష్ దొర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భద్రాద్రి జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షులు దారబోయిన రమేష్, మండల నాయకులు మడివి నాగేంద్రబాబు, తాటి చంద్రరావు, సున్నం వెంకటేష్, సున్నం సుధాకర్, సడియం అనిల్, భీముడుగూడెం సర్పంచ్ కీసరి కృష్ణ, సున్నం రమేష్, పెంట్లం సర్పంచ్ కారం శివ, కొర్స నాగరాజు, నరసింహారావు, గోపాలరావు, ఆదివాసీ యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 జైలు భరోను విజయవంతం చేయాలి: సీఐటీయూ



**టేకులపల్లి,ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు అబ్దుల్ నబీ పిలుపునిచ్చారు. ముత్యాలంపాడు ఎక్స్‌రోడ్ సులానగర్ పీ హెచ్‌సీలో మంగళవారం మజహరి (విజయ) అధ్యక్షతన జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కన్వీనర్ హైమావతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 124.6 మి.మీ. వర్షపాతం నమోదు

- **జిల్లాలోనే అత్యధికం – రికార్డులను పరిశీలించిన సీపీఓ బృందం**





**టేకులపల్లి,ఆగస్టు04,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో మంగళవారం 124.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై జిల్లాలోనే అత్యధికంగా నిలిచింది. ఈ నేపథ్యంలో నమోదైన వర్షపాతం వాస్తవమా కాదా అనే అంశాన్ని నిర్ధారించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఓ కార్యాలయం నుంచి స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఎస్ఓ) ఉదయభాస్కర్ మండలాన్ని సందర్శించారు.తహసీల్దార్ కార్యాలయంలోని మాన్యువల్ రైన్‌గేజ్‌తో పాటు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ (ఏడబ్ల్యూఎస్) రికార్డులను పరిశీలించిన అనంతరం నమోదైన 124.6 మి.మీ. వర్షపాతం సక్రమంగానే నమోదైందని ఆయన ధృవీకరించారు.వర్షపాతం నమోదులో ఖచ్చితత్వం పాటించాలని, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్‌లో ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో మండల తహసీల్దార్ ఎల్. వీరభద్రం, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణప్రసాద్, మండల గణాంక అధికారి ఎస్.కె. ఫిరోజ్, ఏడబ్ల్యూఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రూప్‌సింగ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

- **అండగా ఉంటామని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్**

**టేకులపల్లి,ఆగస్టు 4, ప్రజాజ్యోతి:**మండలంలోని ఆర్‌సీ పేట గ్రామానికి చెందిన ఈసం వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందడంతో, వారి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్ మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చిన కోరం సురేందర్, తన వంతు సహాయంగా రూ.10,000 నగదు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన, ఇలాంటి విషాద సమయంలో ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు వచ్చి బాధితులకు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వాసం సువర్ణ, ఉపసర్పంచ్ ఈసం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని మృతుడికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఇందుకుమార్‌కు నియామక పత్రం



**ఆళ్ళపల్లి,ఆగస్టు4(ప్రజా జ్యోతి)** ఆళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడిగా ఇనుముల ఇందుకుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. మంగళవారం కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఇందుకుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నిర్ణయాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.